క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. నయీంనగర్, శ్రీనగర్ కాలనీ, లష్కర్ సింగారం ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు గురువారం అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. కొత్తవాడ ప్రాంతంలో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు, గిర్మాజీపేట, మార్కెట్ ఏరియాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 నుంచి వరకు, గోవిందరాజుల గుట్ట, హనుమాన్ దేవాలయం ప్రాంతాల్లో మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు భూభారతి చట్టంపై అవగాహన

హసన్‌పర్తి: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ చల్లా ప్రసాద్ తెలిపారు. ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్‌లో ఉదయం కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు.

నేడు కల్చరల్ అండ్ స్పోర్ట్స్ డే

కేయూ క్యాంపస్: కేయూలోని క్యాంపస్ కళాశాలలో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ డే వేడుకలను కేయూ ఆడిటోరియంలో గురువారం నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ మమత ఒక ప్రకటనలో తెలిపారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డు



కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థ నగర్ కాలనీకి చెందిన డాక్టర్ సీహెచ్.ప్రణీత్ కుమార్.. సంగీత పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఇటీవల హలేల్ మ్యూజిక్ స్కూల్ ఆన్‌లైన్ సంగీత పోటీల్లో పాల్గొని రికార్డు సాధించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదుగా సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ అందుకున్నారు.

కాజీపేట ఆర్పీఎఫ్ సీఐగా చటర్జీ




కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) సీఐగా విజయవాడ ఆర్పీఎఫ్ క్రైం బ్రాంచ్‌లో సీఐగా పని చేస్తున్న చటర్జీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్పీఎఫ్ సీఐగా పనిచేసిన ఎం.సంజీవరావును మల్కాజ్‌గిరి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్ సీఐగా బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

నూతన సంక్షేమ సంఘం ఎన్నిక



నయీంనగర్: ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో, వీడియో జర్నలిస్టుల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని అడ్‌హక్ కమిటీ నేతలు దాసరి శ్రీనివాసులు, గోకారపు శ్యామ్, ఆవుల సంపత్ కుమార్, మోహన్ బెలిదే శ్రీనివాస్ ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా బోళ్ల అమర్ (సాక్షి టీవీ), కోశాధికారిగా గొట్టె వెంకన్న (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా చేతి శ్రీనివాస్, తోట తిరుమల్, జాయింట్ సెక్రటరీలుగా దిలీప్, బొడిగె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా హరీష్, రమేష్, మోహన్, నయీంపాషా, రమేష్‌ను ఎన్నుకున్నారు.

మాదక ద్రవ్యాలతో ముప్పు



వరంగల్: గంజాయి, డ్రగ్స్, గుట్కాలాంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ.షుకుర్ సూచించారు. జాగృతి పోలీస్ కళా బృందం 12వ డివిజన్ దేశాయిపేట ఎస్పీఆర్‌కాలనీలో మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి అమ్మినా, సేవించినా 87125 84473 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై చాంద్‌పాషా, కళాబృందం ఇన్‌చార్జ్ ఉమెన్ ఏఎస్సై నాగమణి, సభ్యులు విలయమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్‌సింగ్, శ్రీనివాస్, నారాయణ, విక్రంరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ కేసు' నమోదు

ఖిలా వరంగల్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి అబ్బనికుంట వరంగల్‌కు చెందిన సూర నికల్.. అదే ప్రాంతానికి చెందిన వసంత్‌ను ఆదివారం సాయంత్రం బైక్‌పై ఓసిటీకి తీసుకెళ్లి నిర్జన ప్రదేశంలో కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా గాయపర్చాడు. బాధితుడు వసంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నికల్‌ను అరెస్ట్ చేసినట్లు వివరించారు.

వేసవిలో భలే గిరాకీ

- కిటకిటలాడుతున్న జ్యూస్ సెంటర్లు
- ఎండలకు పండ్ల రసాలు తాగి ఉపశమనం పొందుతున్న ప్రజలు

కాజీపేట: వేసవి ఎండల తాపం నుంచి ఉపశమనం పొందేందుకు నగర ప్రజలు చల్లని పండ్ల రసాలు తాగడానికి ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్రా, ఇతర ప్రాంతాల వలస వచ్చిన కొందరు వ్యాపారులు వరంగల్ నగరంతో పాటు మండల కేంద్రాలు, పెద్ద గ్రామాల్లో ఫ్రూట్ జ్యూస్ స్టాళ్లను ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఫ్రూట్‌జ్యూస్ వ్యాపారం సీజనల్ బిజినెస్ కావడంతో ఫిబ్రవరి నెలలోనే కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పట్టణాల్లో మకాం వేసి వ్యాపారాన్ని మొదలు పెట్టారు. ఒంగోలు, ప్రకాశం, గుంటూరు తదితర జిల్లాల నుంచి దాదాపు 2వేల మందికి పైగా కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు. ట్రైసిటీగా పిలువబడే వరంగల్ నగరంలో రద్దీ ప్రాంతాల్లో వందలాది ఫ్రూట్ జ్యూస్ దుకాణాలు వెలిశాయి. ఒక కాజీపేట పట్టణంలోనే దాదాపుగా 25కు పైగా ఫ్రూట్‌జ్యూస్ కేంద్రాలు ఉన్నాయి. జ్యూస్ తాగడానికి వచ్చే వారితో సెంటర్లు నిత్యం కిటకిటలాడుతున్నాయి. అన్ని రకాల పండ్లతో తయారు చేసిన ఫ్రూట్ జ్యూస్, మజ్జిగ, స్పెషల్ లస్సీ, నిమ్మరసం, బాదం పాలు, ఫలుదా, ఫ్రూట్ సలాడ్‌తో పాటు వివిధ పండ్ల రసాలు లభ్యమవుతున్నాయి. ఒక్కోసారి జ్యూస్ తాగడానికి ఐదు నిమిషాలకుపైగా సమయం పడుతోందంటే గిరాకీ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రోజుకు ఖర్చులన్నీ పోనూ రూ.2 వేలకుపైగా లాభం వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు.



కాజీపేటలో వెలసిన ఫ్రూట్ జ్యూస్ సెంటర్

ఘనంగా పోషణ పక్షోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్



ఖిలా వరంగల్: ప్రతిజ్ఞ చేయిస్తున్న రమాదేవి

హసన్‌పర్తి: నగర వ్యాప్తంగా అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ పక్షోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. హసన్‌పర్తి మండలం ముచ్చర్లలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడాపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ వీసం ఉమాదేవి మాట్లాడుతూ చిరుధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని వివరించారు. గర్భిణులు తప్పకుండా ప్రతినెలా బరువు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్, కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనియ్యవచ్చని తెలిపారు.

శాకరాశికుంటలో అన్నప్రాసన

ఖిలా వరంగల్: పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా వరంగల్ 39వ డివిజన్ శాకరాశికుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.రమాదేవి ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడంపై చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జక్కుల సుభాషిని, జోత్స్న, శారద, శైలజ, జయ, వనజ, జ్యోతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌లో చిరు ధాన్యాలతో వంటకాలు

న్యూశాయంపేట: పోషణ్ పక్వాడాలో భాగంగా వరంగల్ శివనగర్ సర్కిల్ చింతల్ –1 అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల వంటకాలపై సర్కిల్ సూపర్‌వైజర్ ఆశా బుధవారం బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలతో వంటకాలను తయారు చేసి అందజేశారు. పరిశుభ్రత, పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం పెనీనా, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆశ కార్యకర్త రవళి, అంగన్‌వాడీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ చౌరస్తా: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై 16నెలల్లోనే వ్యతిరేకత మొదలైందని, కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పెద్దమ్మగడ్డలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్‌కుమార్ ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం యాదవనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ 4వ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ మనోజ్‌కుమార్, కార్పొరేటర్ అశోక్‌యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ ప్రచార రథం ప్రారంభం

హన్మకొండ: బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రచార రథాన్ని ఆరెపల్లి శివారులోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద హనుమాన్ మాలాధారులతో కలిసి వినయ్‌భాస్కర్ ప్రారంభించారు.

ఆర్థిక సాయం అందజేత



ఎంజీఎం: ఇటీవల మృతిచెందిన ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం కొత్తకొండ సబ్‌సెంటర్ ఆశ కార్యకర్త అందె స్వరూప కుటుంబానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు రూ.1.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈమేరకు హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య చేతుల మీదుగా బాధిత కుటుంబీకులకు బుధవారం అందించారు. అలాగే, సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఫాతిమానగర్ డైరెక్టర్ బాలస్వామి రూ.20 వేలు, జిల్లా ఆశ కార్యకర్తలు రూ.42,500లను అందజేశారు. కార్యక్రమంలో ముల్కనూర్ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అహ్మద్, డాక్టర్ మంజుల, డెమో అశోక్‌రెడ్డి, స్థానిక పల్లె దవాఖాన వైద్యురాలు మౌనిక, నివేదిత, సూపర్‌వైజర్ రాజయ్య, నర్సులు అనితకుమారి, సత్యవేద, గీత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'నియంతలా వ్యవహరిస్తున్న శ్రీనివాస్'



సమావేశంలో మాట్లాడుతున్న ఆరెపల్లి శ్రీనివాస్

హన్మకొండ: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ నియంతలా వ్యవహరిస్తున్నారని అసోసియేషన్ టీజీ ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు ఆరెపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బక్క దానయ్య అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ అతిథి గృహంలో అసోసియేషన్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో సెక్రటరీ జనరల్‌గా తనకు ఓటమి తప్పదనే అభద్రతాభావంతో అసోసియేషన్ బైలాకు విరుద్ధంగా ఆయన ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. ఫిబ్రవరి 22న హైదరాబాద్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిలదీసినందుకు ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి బక్క దానయ్యపై కక్ష పెంచుకున్నారని అన్నారు. సమావేశంలో అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్లు పి.రామస్వామి, ఆర్.రమేష్ కుమార్, నాయకులు డి.స్వదేశ్ కుమార్, కె.బాలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



హన్మకొండ అర్బన్: హనుమకొండ జిల్లా నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాస్యనాయక్.. నాల్గో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రావీణ్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం కార్యదర్శి రామునాయక్, రాజు, భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నయీంనగర్: ఈనెల 19న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వికలాంగుల రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వికలాంగుల పింఛన్‌ను రూ.4వేల నుంచి రూ.6 వేలకు, వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని కోరారు. 5శాతం రిజర్వేషన్ అమలుచేస్తూ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తాళ్లపల్లి కుమార్, మహేందర్ మాదిగ, సుజాత, చంద్రు నాయక్, బాబు, సారలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

హన్మకొండ: ఫార్మసీ విద్యార్థులు ఔషధ తయారీ, మార్కెటింగ్, ఎగుమతిపై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ముంబైలోని క్వాలిటీ అస్యూరెన్స్ ఏ సొల్యూషన్ ఫార్మా స్యూటికల్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ అశుతోష్ దీక్షిత్ సూచించారు. హనుమకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా స్యూటికల్ ట్రెనింగ్ అండ్ గుడ్ మ్యాన్‌ఫ్యాక్చర్ ప్రాక్టీసెస్ ఫర్ యాక్టివ్ ఫార్మా స్యూటికల్ ఇంగ్రిడియన్స్ అనే అంశంపై జాతీయ సెమినార్ బుధవారం జరిగింది. కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల చైర్మన్ టి.జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ దుర్కే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోమియోపతితో వ్యాధులు నయం

హసన్‌పర్తి: సూక్ష్మమైన హోమియోపతి గుళికలతో మొండి వ్యాధులు నయమవుతాయని హోమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పరికిపండ్ల అశోక్ అన్నారు. హోమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ శామ్యూల్ హనీమాన్ జయంతి వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఎర్రగట్టు గుట్ట ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో స్వార్థపూరిత వింత పోకడలతో పర్యావరణం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ తాళ్ల సోమన్న, డక్టార్ రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి, దేవస్థాన ఈఓ వెంకట్రామ్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

హసన్‌పర్తి: ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ చల్లా ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాములు మాట్లాడుతూ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లా అశోక్, మంద సుచేందర్, వేలు సుమన్, రజిత, సతీష్, మౌనిక, రమేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉద్యోగావకాశాలు మెండు

కాజీపేట రూరల్: ఎన్‌సీసీ కేడెట్లకు అధిక ఉద్యోగావకాశాలు లభిస్తాయని బిషప్ బెరెట్టా హైస్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ జయప్రతాప్ రెడ్డి అన్నారు. కాజీపేటలోని హైస్కూల్లో ఎన్‌సీసీ విద్యార్థులకు ఏ సర్టిఫికెట్లను బుధవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీతో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. ఎన్‌సీసీ అధికారి కె.భవాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హవల్దార్ మక్బూల్‌బాషా, హవల్దార్ ప్రవీణ్ దస్‌కడే, ఉపాధ్యాయులు జి.స్టానిస్లాస్, సతీష్‌రెడ్డి, రాజు, సురేందర్ పాల్గొన్నారు.

అగంతకులను అరెస్ట్ చేయాలి

వరంగల్ లీగల్: సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాది మంతపురం కిషోర్‌పై అగంతకులు జరిపిన హీనమైన భౌతికదాడిని వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్లు తీవ్రంగా ఖండిస్తున్నాయని, వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య విలువలు, న్యాయ వ్యవస్థ ప్రతిష్టను క్షీణింపజేస్తాయని పేర్కొన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలని కోరారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

విద్యారణ్యపురి: నల్గొండ జిల్లా నిడమనూరు మండలం బొక్కముంతల పహాడ్ గ్రామానికి చెందిన దళిత యువతి మల్లేశ్వరి ఆత్మహత్యకు కారమైన జాన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ బాధ్యులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట బుధవారం ఆందోళన చేశారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, నాయకులు చెట్టుపెల్లి శివకుమార్, శ్రావణి, తేజశ్రీ, హరీష్, కార్తీక, మహేశ్వరి, స్వాతి, శ్రుతి, పూజ, రోజా, కల్పన, ప్రణతి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన

ఖిలా వరంగల్: మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై వరంగల్ రంగశాయిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి, పోలీస్ కమిషరేట్ నేర నిరోధక విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ రమ్య అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫిలిప్స్ రాజ్ హాజరై సైబర్ క్రైమ్, మానవ అక్రమ నిర్మూలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈసంపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యదర్శికి సన్మానం

కాజీపేట: బార్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొత్త రవిని కాజీపేట మండల కేంద్రంలో బీజేపీ మండల నాయకులు బుధవారం సన్మానించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, చాంద్‌పాషా, జీవన్ ప్రకాష్, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో బుధవారం చేరారు. మండల యాదవ సంఘం కోశాధికారి కాయిత వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన నాయకులకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి దర్గా కాజీపేట ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కాయిత రాజ్‌కుమార్ యాదవ్ ఆహ్వానించారు. 62వ డివిజన్ అధ్యక్షుడు మేకల శ్రావణ్ కుమార్ యాదవ్, బోయిని పెద్ద రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పీజీ కోర్సుల నాల్గో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పరిపాలన భవనం వద్ద బుధవారం ఆందోళన చేశారు. అనంతరం రిజిస్ట్రార్ రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26నుంచి నిర్వహించనున్న పరీక్షలు వాయిదా వేయాలని కోరారు.

లష్కర్‌బజార్‌లో వైద్యశిబిరం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికశాఖ సహకారంతో హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రాక్టీసింగ్ పాఠశాల వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్‌లకు బీపీ, రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మెకానిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోజు వెంకటాచారి, సంఘం బాధ్యులు శ్రీనివాస్, అమ్జద్, హాజీ, రమేష్, రవి, రాజు, శ్రీనివాస్, సుభాన్, రంజిత్ పాల్గొన్నారు.

కోటలో చలివేంద్రం ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పుకోటలోని హనుమాన్ జంక్షన్ వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బోగి సురేష్, చందర్, వీరన్న కేశవ రాజు, శ్రీనివాస్ నరేష్, కుమార్, రాంబాబు, కిరణ్, రాంబాబు, నరేష్, ఏసీరెడ్డి రమేష్, శివమ్, విజయ్, మధు, జార్జీ పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి

వరంగల్: జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని, నిరసనలు, దీక్షలతో ఏమీ సాధించలేరని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మురళిని టీయూడబ్ల్యూజే(హెచ్143/ఐజేయూ) నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ల నాయకులు కోరుకొప్పుల నరేందర్, ఎస్.రాంచందర్, ఎం.దుర్గాప్రసాద్, వాంకిడి శ్రీనివాస్, పి.శివకుమార్, టి.శ్రీధర్‌రెడ్డి, జి.మధు, ఎస్.రవి పాల్గొన్నారు.

సట్టా స్థావరంపై దాడి

ఖిలా వరంగల్: ఆన్‌లైన్‌లో ఆడుతున్న సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి బుడిదిగడ్డ శాంతినగర్ జంక్షన్‌లోని ఓ ఇంట్లో సట్టా ఆడుతున్న బండి రాజును అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి రూ.7320ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం

కేయూ క్యాంపస్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా తమలో నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, అంకితభావం చాలా ముఖ్యమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అమరవేణి, గోవా యూనివర్సిటీ కామర్స్ ప్రొఫెసర్ రమేష్, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్, రిటైర్డ్ ప్రొఫెసర్ సక్రియా, సత్యవతి, సీహెచ్.రాజేశం, అధ్యాపకులు ఫణీంద్ర పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



బహుమతులు అందుకున్న విద్యార్థినులు

కేయూలో పార్ట్‌టైం అధ్యాపకుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు మినిమం టైంస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ నుంచి పరిపాలన భవనం వరకు పార్ట్‌టైం అధ్యాపకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఉద్యోగ భద్రత లేకుండా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని వాపోయారు. సంఘం ప్రధాన కార్యదర్శి నరేంద్రనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజీ నాయక్, బాధ్యులు డాక్టర్ తిరుణహరి శేషు, బక్కి శ్రీనివాస్, సంజీవ్, దేవి, మౌనిక, రమేష్, నవీన్, రవి, కిరణ్‌కుమార్, ఫణిందర్, సత్యనారాయణ, చందర్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో సచివాలయం

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లోని పార్ట్‌టైం అధ్యాపకులకు నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న నిర్వహించనున్న చలో సెక్రటరియేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు కరపత్రాలను ఆవిష్కరించారు.

దివ్యాంగుల రిజర్వేషన్ల కోసం ఉద్యమం

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎన్పీఆర్డీ ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వర్తించేలా మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతూ హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల వెంకన్న, రాజు, ప్రశాంత్, రమేష్, భూక్య రాజు, డాక్టర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

ఘనంగా గోవిందరాజస్వామి రథోత్సవం

వరంగల్: గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్ద రథోత్సవం నాల్గో రోజు ఎల్లం బజార్‌లో బుధవారం ప్రారంభమై సత్య ఆస్పత్రి మీదుగా గిర్మాజీపేట బొడ్రాయి, హనుమండ్ల గుడి వద్దకు చేరుకుంది. స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో దేవాలయ ఈఓ మిట్టపల్లి భాస్కర్ నేతృత్వంలో రథోత్సవం సాగింది. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, యాట సత్యనారాయణ, ఆది నారాయణ, పర్ష శ్రీనివాస్, వేణు, నరహరి, మదల్, శివ, రాజేష్, గోవిందు, సాగర్, అరుణ్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో భక్తులు

ట్రస్ట్‌బోర్డు ప్రమాణ స్వీకారం

గోవిందరాజ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులతో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ధరణికోట అనిల్, ఈఓ మిట్టపల్లి భాస్కర్ బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మత్రిపల్లి సంజీవరావు, డైరెక్టర్లుగా గూడ శారద, యాట సత్యనారాయణ, గుల్లపల్లి రామకృష్ణ, దొడు నాగరాజ్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా వరియోగుల లక్ష్మణ స్వామి ప్రమాణ స్వీకారం చేశారు.

లక్ష్యసాధనకు సానుకూల దృక్పథం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హన్మకొండ: విద్యార్థినులు లక్ష్యసాధన కోసం సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ వేణుమాధవ్ సూచించారు. హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల దేవి అధ్యక్షతన బుధవారం జరిగిన ఆమతి కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.వేణుమాధవ్, డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన, రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను సన్మానించారు. విద్యార్థినుల నృత్యాలు అలరించాయి.